క్లుప్తంగా

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

రేపల్లె రూరల్: పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను బాలల దినోత్సవం 14న నిర్వహించే వేడుకల్లో అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎంసీఏ సభ్యులు సజ్జా లోకేశ్వరరావు, కంఠంనేని సుబ్బారావు, కిలారు రాజగోపాల్‌ప్రసాద్, జీ.బాపారావు, ఎన్.రమేష్ బాబు, నంబూరు సత్యప్రసాద్, వేజళ్ల చక్రపాణి, వడ్లమూడి సాంబశివరావు, వేములపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నైపుణ్య గణన సక్రమంగా నిర్వహించాలి



కర్లపాలెం: వృత్తి నైపుణ్య గణన సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బందికి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర నైపుణ్యాభి సంస్థ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి 15 నుంచి 59 సంవత్సరాలలోపు వారందరి వివరాలను సర్వే చేయాలని చెప్పారు. ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా ప్రతి వ్యక్తికి సంబంధించిన వృత్తి నైపుణ్యం వివరాలను నమోదు చేయాలని చెప్పారు. డిసెంబర్ 31వ తేదీ లోపు అన్ని గ్రామాలలో సర్వే పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, శిక్షణ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

రేపల్లె రూరల్: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి కట్టా స్వాతీ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాలలో భాగంగా ప్రతి రోజు విద్యార్థులకు ప్రోత్సహించేందుకు వివిధ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 14న చిత్రలేఖనం, 15న పుస్తక ప్రదర్శన, 16న పాటల పోటీలు, 17న కథలు చెప్పటం, 18న తెలుగు వ్యాసరచన, 19న మ్యూజికల్ చైర్స్, 20న వారోత్సవాల ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నగరం: మంత్రిపాలెం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ప్రారంభిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాహకుడు జొన్న బ్రహ్మేంద్ర మంగళవారం తెలిపారు.

కొల్లూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి నిర్వహించనున్నట్లు కొల్లూరు శాఖ గ్రంథాలయాధికారి వై. రాంబాబు మంగళవారం తెలిపారు.

అమర్తలూరు(వేమూరు): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఇంటూరు గ్రంథాలయ అధికారి సుధీర్ తెలిపారు.

చుండూరు(వేమూరు): గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని వలివేరు గ్రంథాలయాధికారి శివకుమారి తెలిపారు.

చేనేత పరిశ్రమకు నిధులివ్వకపోవడం అన్యాయం

ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. బాలాజి



మాట్లాడుతున్న బాలాజి

భట్టిప్రోలు: అసెంబ్లీ బడ్జె సమావేశాల్లో ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవులు ప్రవేశ పెట్టిన రూ. 2. 94 లక్షల కోట్ల బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. బాలాజి అన్నారు. మంగళవారం ఆయన భట్టిప్రోలులో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించిన దాఖలాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 2 వేల కోట్లు కేటాయించడంతో పాటు నేతన్నలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కె. రామకోటేశ్వరరావు, కె. వీరమోహన్‌రావు, ఏఐటీయూసీ నాయకులు బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పేరలి విద్యార్థి



కర్లపాలెం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరగనున్న కబడ్డీ పోటీలకు 9వ తరగతి విద్యార్థిని బాల కీర్తన ఎంపికైందని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యు.అపర్ణ తెలిపారు. బాలికతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతిరావును ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశం

రేపల్లె రూరల్: పట్టణంలోని శ్రీగుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో బుధవారం వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొనే సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

డీఎస్పీ రామాంజనేయులు



స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రామాంజనేయులు

చందోలు(కర్లపాలెం): పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా దర్యాప్తు చేసి పరిష్కరించాలని బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు ఆదేశించారు. చందోలు పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ రామాంజనేయులు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల విషయాలను ఎస్ఐ స్వామి శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో బహిరంగంగా మద్యం సేవించే వారిని గుర్తించి బహిరంగంగా మద్యం సేవించరాదని వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ హరికృష్ణ ఉన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై అవగాహన సదస్సు

చుండూరు(వేమూరు): గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు స్టేట్ కో-ఆర్డినేటర్ మోహనరావు అన్నారు. చుండూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మ గాంధీ చిత్ర పటాలకు ఎంపీపీ జాలాది రూబేన్ పూల మాలలు వేసి, నివాళులర్పించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రణాళికపై రెండు రోజులు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపీడీవో కుమార్‌స్వామి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రూ.10.64 లక్షల అపరాధ రుసుం

కొల్లూరు : విద్యుత్తు శాఖ విస్తృత స్థాయిలో నిర్వహించిన క్షేత్రస్థాయి తనిఖీల్లో రూ. 10.64 లక్షల అపరాధ రుసుం విధించినట్లు ఆ శాఖ అధికారులు మంగళవారం వెల్లడించారు. మండలంలోని రావిలంక, చిలుమూరు, ఈపూరు, గాజుల్లంక, కొల్లూరు, కోటిపల్లి, పెదలంక, అనంతవరం, కొల్లూరు ప్రాంతాల్లో 70 బృందాలతో విద్యుత్తు విజిలెన్స్, ఆపరేషన్ విభాగాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాయి. విద్యుత్తు చౌర్యం, అదనపు విద్యుత్తు వినియోగం, ఇతర కేటగిరీల్లో విద్యుత్తు వాడుకుంటున్న 303 మందిని గుర్తించి, పెనాల్టీ విధించినట్లు వెల్లడించారు. 5,434 సర్వీసులను తనిఖీ చేసిన బృందాలు నిబంధనలు మీరి విద్యుత్తు వినియోగిస్తున్న వినియోగదారులను గుర్తించారు. అపరాధ రుసుం చెల్లించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. జిల్లా పర్యవేక్షక ఇంజనీరు కేవీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సీహెచ్ వెంకటేశ్వరరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీవీ చిరంజీవి తనిఖీల్లో పాల్గొన్నట్లు కొల్లూరు ఏఈ కె.సుధాకర్‌బాబు తెలిపారు.

శివాలయాల్లో విశేష పూజలు



భట్టిప్రోలు: కార్తిక మాసం పురస్కరించుకుని భట్టిప్రోలులోని శివాలయాల్లో విశేష పూజలు జరుగుతున్నాయి. పెదపులివర్రు శ్రీ రాజరాజ నరేంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారికి మంగళవారం ప్రాతఃకాలంలో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. దేవతల గుడిగా ప్రసిద్ధి గాంచిన వితలేశ్వరస్వామి, హేమ వితలేశ్వరస్వామి, భ్రమరాంబ మల్లేశ్వరస్వామి, ఐలవరం శ్రీ రామలింగేశ్వరస్వామి, వెల్లటూరు అగస్తేశ్వరస్వామి పలు దేవాలయాల్లో అభిషేకాలు జరిగాయి. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

పురుగు మందుల వాడకం తగ్గించాలి



సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

భట్టిప్రోలు: రైతులు సాధ్యమైనంత మేర రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం బాపట్ల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయంతో మంగళవారం ఐలవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ జి. మీరయ్య, వీఏఏ ఎ. రమేష్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి: వరిలో చిరు పొట్ట దశ నుంచి కంకి బయటకు వచ్చే వరకు వరికి నల్లి ఆశించే తాలు కంకెలు ఏర్పడే ప్రమాదం ఉందని బాపట్ల జిల్లా వనరుల కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి. కృష్ణవేణి పేర్కొన్నారు. మంగళవారం చెరుకుపల్లి మండలంలోని కామినేనివారిపాలెం, పులిగడ్డవారి పాలెం గ్రామాలలో మండల వ్యవసాయ శాఖాధికారి టి. గంగాధర్ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రంకు చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్ర సందర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్, శాస్త్రవేత్తలు పి.మధువాణి, ఎన్.కామాక్షి పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి షేక్ అక్తర్ హుస్సేన్ అమర్తలూరు మండలంలోని పాంచాళ వరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఏఓ లోకేశ్వరి, ఏఈఓ క్రాంత్, సుధీర్, సాయి దుర్గ పాల్గొన్నారు. ప్రధాన శాస్త్రవేత్త బి.కృష్ణ వేణి పెదపూడి గ్రామంలో వరి పంట పొలాలు మంగళవారం పరిశీలించారు. శాస్త్రవేత్తలు పి.మధువాణి, కామాక్షి, బాపట్ల వ్యవసాయ సంచాకులు లక్ష్మీ, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ అక్తర్ హుస్సేన్ ఏఓ లోకేశ్వరి పాల్గొన్నారు.

కర్లపాలెం: వ్యవసాయాధికారి సుమంత్‌కుమార్ మంగళవారం తుమ్మలపల్లి, పెదపులుగువారిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి భాగ్యలక్ష్మి, వీఏఏలు లివింగ్ స్టన్, శివప్రసాద్ ఉన్నారు.

రేపల్లె రూరల్: మండల వ్యవసాయ అధికారి ఆర్. విజయ్‌బాబు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడ్డికాయలంక, ఉప్పూడి గ్రామాల్లో మంగళవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. రైతులకు పలుసూచనలు చేశారు.

క్రీడా దుస్తులు పంపిణీ



అమర్తలూరు(వేమూరు): క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఐ జానికి అమర్ వర్ధన్ అన్నారు. అమర్తలూరు మండలంలోని గోవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడాదుస్తులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థి గొటిపాటి శ్రీనివాసరావు క్రీడకారులకు దుస్తులు అందజేయడం జరిగిందన్నారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు టి.శివ శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఉండాలని ఆయన కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం



కొల్లూరు : అగ్ని ప్రమాదం సంభవించి ఓ పూరిల్లు దగ్ధమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని తోకలవారిపాలేనికి చెందిన పులిపాక నాగరాజుకు పూరింటి నుంచి మంటలు ఎగసిపడుతుండటంతో గమనించిన కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటపడ్డారు. మంటల తీవ్రత అధికమవడంతోపాటు స్థానికులు మంటలను అదుపు చేసేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ప్రమాదం కారణంగా గృహంలోని వస్తువులు మొత్తం అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని ప్రమాద బాధితులకు సర్పంచి కృష్ణమోమన్ 25 కిలోల బియ్యం అందజేశారు.

చుండూరు ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

చుండూరు(వేమూరు): చుండూరు పోలీసు స్టేషన్‌లో షేక్ రహిమాన్ ఎస్ఐగా బాధ్యతలు మంగళవారం చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ ప్రకాశం జిల్లా బదిలీ చేశారు. బాపట్ల టౌన్ ఎస్ఐ గా పని చేస్తు బదిలీపై చుండూరు పోలీసు స్టేషన్‌లో బాధ్యలు చేపట్టడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బాపట్లటౌన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీ సమీపంలో సైకిల్‌పై వస్తున్న శివయ్య అనే వ్యక్తిని కర్లపాలెం నుంచి కొబ్బరికాయల లోడుతో బాపట్ల వైపు వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో శివయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి శివయ్యను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

బెల్టు షాపు నిర్వహకుడి అరెస్ట్

వేమూరు: కొల్లూరు మండలంలోని ఈపూరు లంక గ్రామంలో మద్యం బెల్టు షాపుల నిర్వహకుడుని అరెస్ట్ చేసినట్లు సీఐ రవికుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్టు షాపు నిర్వహకుడు వద్ద 10 మద్యం సీసాలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మద్యం బెల్టు షాపుల నిర్వహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పోస్టాఫీసు సందర్శన



సిబ్బందికి సూచనలు చేస్తున్న కరుణాకర్

భట్టిప్రోలు: ప్రతి ఒక్కరికి ఎన్‌పీసీఐ లింక్ అయిన బ్యాంక్ ఖాతా ఉండాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ (తెనాలి) కరుణాకర్ తెలిపారు. మంగళవారం భట్టిప్రోలు పోస్టాఫీస్‌ను సందర్శించి, లావాదేవీలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే బిల్డింగ్ రెన్యూవల్ సర్వీస్‌లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ఎన్‌పీసీఐ లింక్ బ్యాంక్ అకౌంట్ అవ్వకపోవడం వల్ల ప్రభుత్వాలు అందించే పరిహారం పొందలేక పోయే అవకాశం ఉందన్నారు. చాలామందికి బ్యాంక్ అకౌంట్ ఉన్నా కానీ ఎన్‌పీసీఐ లింక్ అవ్వడం లేదన్నారు. ప్రత్యేక క్యాంప్‌లలో పోస్ట్ మాస్టర్, పోస్ట్ మ్యాన్‌లను సంప్రదించి రూ. 200తో ఐపీపీబీ ఖాతాను ప్రారంభించుకోవచ్చునని పేర్కొన్నారు. ఎన్‌పీసీఐ లింక్ అయ్యిందో లేదో తెలుసుకోవాలంటే ఆధార్ కార్డు వెంట తీసుకుని వచ్చి సరి చేసుకోవాలని చెప్పారు. ఆయన వెంట పోస్టు మాస్టర్ ఆర్ చంద్రశేఖర్, సబ్ పోస్టు మాస్టర్ నజీర్, సిబ్బంది భాగ్యరాజ్, ఫణికుమార్, నరసింహ, తదితరులు ఉన్నారు.

సాధన మండలిలో గీతా జ్ఞాన కర్పూర యజ్ఞం



కర్పూర యజ్ఞాన్ని తిలకిస్తున్న వాసుదేవ స్వామీజీ

భట్టిప్రోలు: భట్టిప్రోలులోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో చాతుర్మాస్య వ్రత దీక్ష సమాప్తం, 247వ గీతా జ్ఞాన కర్పూర యజ్ఞం మంగళవారం ఏకాదశి పర్వదినాన ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. కర్పూర యజ్ఞంలో కుంచె నగేష్ కుమార్, మానేపల్లి జగదీష్ కరుణ, పాలకుర్తి మనోహర్ దంపతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి బాపట్ల తపోవనంకు చెందిన వాసుదేవ స్వామీజీ, ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి-తెనాలి)లు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. భగవత్ స్వరూపాన్ని ప్రేమతో ధ్యానించడం భక్తి అని తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు, కృష్ణా జిల్లాల దాస సాహిత్య ప్రాజెక్ట్ టీటీడీ అధ్యక్షుడు గడ్డిపాటి శ్రీనివాసరావు (వాసు) ముఖ్య అతిథిగా విచ్చేసారు. సాధన మండలి అధ్యక్షులు బూర్లె అరుణ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

హామీలను అమలు చేయాలి

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ లలితకుమారి



భట్టిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి, నిలిచిపోయిన సంక్షేమ పథకాలన్నింటిని అమలు చేయాలని ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి కోరారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ అంశాలపై సభ్యులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై అధికారులను నిలదీశారు. భట్టిప్రోలు వితలేశ్వరనగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై సాక్షిలో ప్రచురితమైన కథనంపై ఎంపీపీ లలిత కుమారి అధికారులను ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి సమావేశానికి గైర్హాజరు కావడం గమనార్హం. సంబంధింత ఇరిగేషన్ శాఖాధికారులను సమస్య పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వెంకట రమణ, ఈవోపీఆర్డీ టి.ఉషారాణి, వైస్ ఎంపీపీలు కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)
వేమూరు బ్రాంచ్, బాపట్ల జిల్లా. ఫోన్: 9390478368, ఇ-మెయిల్: bm0068@cggb.co.in

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం వేమూరు బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు బకాయి మొత్తం : ది.16-10-2024 నాటికి రూ.13,28,446/- (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభైఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు. మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి భౌతిక స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వేమూరు బ్రాంచ్ వారిచే ఇ-వేలం" ద్వారా ది.19-12-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ధరావత్తు సొమ్మును ది. 18-12-2024, సా॥5.00 గం॥ల లోపు డిపాజిట్ చేయవలెను. ఇతర వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు): 1) సోమరౌతు కోటేశ్వరమ్మ, భర్త: ధనుంజయరావు, హెచ్.నెం.3-65, చావలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా-522261, 2) సోమరౌతు ధనుంజయరావు, తండ్రి: వెంకటేశ్వరులు, హెచ్.నెం.3-65, చావలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా-522261, 3) సోమరౌతు శ్రీనివాసరావు, తండ్రి: ధనుంజయరావు, హెచ్.నెం.3-65, చావలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా-522261, హామీదారు/ కో-ఆబ్లిగెంట్స్: 4) గోపాలం శ్రీనివాసరావు, తండ్రి: శివ కోటేశ్వరరావు, చావలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా-522261, తనఖాదారులు: 5) సోమరౌతు కోటేశ్వరమ్మ, భర్త: ధనుంజయరావు, హెచ్.నెం.3-65, చావలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా-522261.

ఇ-వేలం తేది మరియు సమయం : 19-12-2024న ఉ॥11.00 గం॥లకు
ధరావత్తు సొమ్మును చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వేమూరు బ్రాంచ్ వారి అకౌంట్ కు ఆర్‌టిజియస్/నెఫ్ట్/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.18-12-2024న సా॥5.00 గం॥లలోపు చెల్లించవలెను.
అకౌంట్ నెం.70681110000247, IFSC Code.UBIN0CG7068

స్థిరాస్తి వివరములు : ఐటెం నెం.1 : 1) ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్, స్థానం: చావలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా, సర్వే నెం.: 100/6, పరిధి: 436 చ.గజములు, యజమాని పేరు: సోమరౌతు కోటేశ్వరమ్మ, సరిహద్దులు: తూర్పు: కుంచె సుదర్శన చక్రపాణికి చెందిన స్థలము, దక్షిణం: బోడపాటి ఉమామహేశ్వరరావుకి చెందిన స్థలము, పడమర: బోడపాటి ఉమామహేశ్వరరావుకి చెందిన స్థలము, మళ్ళీ దక్షిణం: బోడపాటి ఉమామహేశ్వరరావుకి చెందిన స్థలము, మళ్ళీ పడమర: సోమరౌతు సీతారామయ్యకి చెందిన స్థలము, ఉత్తరం: పంచాయితీ బజార్, మళ్ళీ తూర్పు: దండే రామచంద్రయ్యకి చెందిన స్థలము పాక్షికంగా, పిరాటి కమలమ్మ, వెంకటేశ్వరులు, వెంకట కృష్ణరావు లకు చెందిన స్థలము పాక్షికంగా, మళ్ళీ ఉత్తరం:పిరాటి కమలమ్మ, వెంకటేశ్వరులు, వెంకట కృష్ణరావు లకు చెందిన స్థలము పాక్షికంగా.

రిజర్వుధర : రూ.23,50,000/- ధరావత్తు సొమ్ము : రూ.2,35,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

బిడ్డర్లు తమ బిడ్డును సమర్పించే ముందు మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు, వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులకోసం వెబ్‌సైట్ : https://bankauctions. And https://cggb.in/tenders-auctions ను సందర్శించాలని సూచించడమైనది. అధీకృత అధికారికి తెలిసినంత మేరకు ఈ ఆస్తిపై ఎటువంటి బకాయిలు లేవు. ఆసక్తిగల బిడ్డర్ అధీకృత అధికారి యొక్క ఉత్తమ సమాచారం కొరకు ది.11-12-2024న వేలం మరియు ఆస్తిని తనిఖీ చేసి వివరాలను నిర్ధారించుకోవడానికి మొబైల్ నెం.9390478368, 9390478353, మెయిల్ ఐడి : bm0068@cggb.co.in ను సంప్రదించవచ్చు.
స్థలము : వేమూరు తేది : 08-11-2024 సం/- అధీకృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)
పేటేరు బ్రాంచ్, బాపట్ల జిల్లా. ఫోన్: 9394290901, ఇ-మెయిల్: bm0088@cggb.co.in

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible] 2002 ప్రకారం పేటేరు బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు బకాయి మొత్తం : ది.30-09-2022 నాటికి రూ.39,34,982/- [illegible] మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు. [illegible] దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన [illegible] చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, పేటేరు బ్రాంచ్ వారిచే ఇ-వేలం" ద్వారా ది.18-12-2024న [illegible] ధరావత్తు సొమ్మును ది.17-12-2024, సా॥5.00 గం॥ల లోపు డిపాజిట్ చేయవలెను. ఇతర వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు): 1) శ్రీ [illegible], డి.నం.414-24-7/2, [illegible], రేపల్లె, గుంటూరు జిల్లా-522265. [illegible]

ఇ-వేలం తేది మరియు సమయం : 18-12-2024న ఉ॥11.00 గం॥లకు
ధరావత్తు సొమ్మును చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, పేటేరు బ్రాంచ్ వారి అకౌంట్ కు ఆర్‌టిజియస్/నెఫ్ట్/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.17-12-2024న సా॥5.00 గం॥లలోపు చెల్లించవలెను.
1) ఐటమ్ నెం.1 మరియు ఐటమ్ నెం.2లకు అకౌంట్ నెం.70881110000210, IFSC Code.UBIN0CGGB7088

స్థిరాస్తి వివరములు : ఐటెం నెం.1 : 1) ఇంటి స్థలం, స్థానం: 14వ వార్డు, 24వ బ్లాక్, డోర్ నెం.7కు దక్షిణంవైపు, రేపల్లె, సర్వే నెం.: డి.నం.306/1బి, పరిధి: 242 చ.గజముల ఇంటి స్థలం [illegible]

రిజర్వుధర : రూ.17,77,000/- ధరావత్తు సొమ్ము : రూ.1,78,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఐటెం నెం.2 : 1) ఇంటి స్థలం, స్థానం: 14వ వార్డు, 24వ బ్లాక్, డోర్ నెం.7కు దక్షిణంవైపు, రేపల్లె, సర్వే నెం.: డి.నం.306/1బి, పరిధి: 242 చ.గజముల ఇంటి స్థలం [illegible]

రిజర్వుధర : రూ.17,77,000/- ధరావత్తు సొమ్ము : రూ.1,78,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

[illegible] https://bankauctions. And https://cggb.in/tenders-auctions [illegible] ది.10-12-2024న [illegible] మొబైల్ నెం.9394290901, మెయిల్ ఐడి : bm0088@cggb.co.in ను సంప్రదించవచ్చు.
స్థలము : పేటేరు తేది : 08-11-2024 సం/- అధీకృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 91699 22299

WANTED

■ నూతనంగా ప్రారంభించిన బ్యాంక్ అనుబంధ సంస్థ నందు పనిచేయుటకు VRS, Rtd, వ్యాపారస్తులు కావలెను. జీ+ESI+PF+ ఇన్సెంటివ్స్ -75000/- 7013481406

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818892.

■ Montessori EM School Lakshmipuram, Guntur. Requires Teachers and Incharges. Cont: 6305028254

■ ప్రముఖ కంపెనీ నందు వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul: 10th- డిగ్రీ, Sal: 20k-25k ఉచిత రూము భోజనం సదుపాయం, వర్క్ ఫ్రం హోం అవకాశముంది. Cont: 8073902428

■ ప్రముఖ టోల్‌ప్లాజా నందు పనికి 10th - PG అర్హతగల కంప్యూటర్ ఆపరేటర్ &క్యాషియర్ కావలెను. 8 గం॥ డ్యూటీ, భోజనం + వసతి, ఆకర్షణీయ జీతం. Loc: గుంటూరు, 89196 13904.

■ నెల్లూరు జిల్లా ప్రముఖ పవర్ ఇండస్ట్రీ నందు పర్మినెంట్‌గా పని చేయుటకు Ex-ARMY గార్డ్స్ కావలెను. 8గం॥ డ్యూటీ,జీతం : 34,000/- ఉచిత వసతి కలదు.77999 27624, 77999 27609.

■ బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలపై నైపుణ్యం, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ఫోన్: 9160090024, 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తరఫే దీని క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయమన్నా, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.